శివరంజని..నవరాగిని..వినినంతనే నా తనువులోని.. అణువణువు కరిగించే అమృతవాహిని

శివరంజని..నవరాగిని..ఆ...

రాగాల సిగలోన సిరిమల్లివి.. సంగీత గగనాన జాబిల్లివి ॥2॥

స్వరసుర ఝరీ తరంగానివి..స్వరసుర ఝరీ తరంగానివి..సరసహృదయ వీణావాణివీ

శివరంజని..నవరాగిని..ఆ ..

ఆ కనులు.. పండు వెన్నెల గనులు.. ఆ కురులు.. ఇంద్రనీలాల వనులు ॥2॥

ఆ వదనం అరుణోదయ కమలం.. ఆ అధరం సుమధుర మధుకలశం

శివరంజని..నవరాగిని..ఆ ...

జనకుని కొలువున అల్లనసాగే జగన్మోహిని జానకి..వేణుధరుని రథమారోహించిన విదుషీమణి రుక్మిణి..

రాశీకృత నవరసమయ జీవన రాగచంద్రికా.. లలిత లావణ్య భయద సౌందర్య కలిత చండికా..

రావే.. రావే నా శివరంజనీ..మనోరంజనీ.. రంజనీ..నా రంజనీ..

నీవె నీవె నాలో పలికే నాదానివీ.. నీవె నాదానివీ.. నా దానివి..నీవె నాదానివీ

www.telugulyrics.org